

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 346 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 26-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




# గణనాయక వెళ్లిరా

**- 30 వేలమంది పోలీసులు, 20 డ్రోన్లు, షీ టీమ్‌లతో నిఘా**
**- రూ.39 లక్షలు పలికిన బాలాపూర్ గణేశుడి లడ్డు -**
**రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రమాదాల్లో 13 మంది మృతి: డీజీపీ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** సర్వాంగ సుందరంగా అలంకరించిన వాహనాలు.. భక్తుల భజనలు, కోలాటాలు, నృత్యాలు.. గణేశ్ మహారాజ్ కీ జై అనే నినాదాల మధ్య గౌరీ తనయుడు గంగ ఒడికి చేరాడు. ఎప్పటిలాగే హైదరాబాద్ మహానగరంలో గణేశ్ శోభాయాత్ర వేలాది మంది భక్తుల కోలాహలం, కేరింతల మధ్య శుక్రవారం అద్భుతంగా సాగింది. రాష్ట్రవ్యాప్తంగా విఘ్నేశ్వరుడి వీడ్కోలు యాత్రలు ఎలాంటి విఘ్నాలు లేకుండా ముగిశాయి. బాలాపూర్ గణేశుడు ఈసారి కూడా అందరి దృష్టినీ ఆకర్షించి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే బాలాపూర్ గణేశుడి లడ్డు వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయిలో రూ.39 లక్షలు పలికింది. శోభాయాత్రలో ఖైరతాబాద్ మహాగణపతి ప్రత్యేక ఆక ర్షణగా నిలిచాడు. ఈ మహానిమజ్జన కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు చక్కని సమన్వయంతో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించారు. పోలీసులు భూమార్గంతోపాటు ఆకాశం నుంచి కూడా నిరంతరం నిఘా ఉంచి శోభాయాత్రను ప్రశాంతంగా పూర్తిచేశారు. గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం భక్తుల ఉత్సాహం, భక్తిపారవశ్యంతో కొనసాగింది. ఖైరతాబాద్

2లో

# కర్మన్‌ఘాట్‌లో ఘనంగా వినాయక పూజలు..

**ప్రజల సుఖసంతోషాల కోసం సుశీల, సాంబశివరావు ప్రత్యేక హోమం..**





**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** కర్మన్‌ఘాట్ జై హనుమాన్‌నగర్ కర్నూల్‌గట్టు ప్రాంతంలో వినాయక ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా సుశీల, సాంబశివరావు నిర్వహించారు. సుశీల, సాంబశివరావుతో పాటు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేపట్టారు. భక్తుల ఆధ్యాత్మిక వాతావరణంలో హోమ కార్యక్రమం వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.



# నా లక్ష్యం.. రాహుల్‌ను ప్రధానిగా చూడడమే

**- ఆర్యదాన్ ముహమ్మద్ అవార్డు స్వీకరణ - సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** ఓట్లు, పార్టీలు, నిధులు, ఎన్నికల గుర్తుల దొంగతనం దేశంలో జరుగుతోందని, యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. సంఘ్ పరివార్ సారథ్యంలోని బీజేపీ దేశాన్ని మతం పేరిట విభజిస్తుంటే.. గాంధీ పరివార్ మాత్రం దేశ ఐక్యతకు కృషి చేస్తోందని చెప్పారు. తనకు వ్యక్తిగతంగా, రాజకీయంగా పెద్ద ఆశలు లేవన్నారు.

జట్పీటీసీగా ప్రజా ప్రాతినిధ్య ప్రస్థానాన్ని 2006లో ప్రారంభించిన తాను.. ఈ రెండు దశాబ్దాల్లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, టీపీసీసీ చీఫ్, సీఎం వంటి పదవులను చూశానని, ఇక తన ముందు ఉన్న ఏకైక లక్ష్యం రాహుల్ గాంధీని భారత ప్రధాన మంత్రిగా చూడటమేనని పునరుద్ఘాటించారు. కేరళంలో మొదలైన రాజకీయ మార్పు అనే గాలిని దేశంలోని ప్రతి ఇంటికి, వీధికి, గ్రామానికి, నగరానికి, ప్రతి రాష్ట్రానికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# శ్రీ గణేశ్ లడ్డూ వేలంలో రూ.90 వేల భారీ మొత్తానికి లడ్డూను దక్కించుకున్న కె. బస్వంత్...





**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** సైదాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ కాలనీ, మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో నిర్వహించిన శ్రీ గణేశ్ లడ్డూ వేలం కార్యక్రమం ఎంతో ఆసక్తికరంగా సాగి చివరకు కె. బస్వంత్ రూ.90 వేల భారీ మొత్తానికి లడ్డూను దక్కించుకున్నారు. 13 కిలోల బరువున్న శ్రీ గణేశ్ లడ్డూను రూ.90,000లకు వేలంలో దక్కించుకున్న బస్వంత్‌ను కుటుంబ సభ్యులు, స్థానికులు ఎల్లవేళలా వినాయకునీ ఆశీస్సులు వీరి కుటుంబం పైన ఉంటాయని అభినందించారు. పాత నివాసం, రెడ్డి బస్తీ, సైదాబాద్‌కు చెందిన కె. జగదీశ్వర్ కుటుంబం ఈ లడ్డూ వేలంలో పాల్గొని విజయాన్ని సొంతం చేసు కుంది. విఘ్నేశ్వరుని ఆశీ స్సులతో కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురా రోగ్యాలు, ఐశ్వర్యం సమృద్ధిగా ఉండాలని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.




వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని





అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ నోటీసులు

## సాహితీ ఇన్‌ఫ్రా కేసులో సమన్లు



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** హైదరాబాద్ శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మనీలాండరింగ్ కేసులో భాగంగా ఈ సమన్లు జారీ చేసింది. ఈనెల 27వ తేదీన విచారణకు హాజరుకావాలని అరికెపూడి గాంధీని ఈడీ ఆదేశించింది. సాహితి ఇన్‌ఫ్రా నుంచి అరికెపూడి గాంధీకి సంబంధించిన బ్యాంకు ఖాతాల్లోకి సుమారు రూ.2.1 కోట్ల మేర నిధులు బదిలీ అయినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ ట్రాన్సాక్షన్ల స్వభావం, వాటిని ఎందుకు పంపించారు, వాటికి చట్టబద్ధమైన వ్యాపార కారణాలు ఉన్నాయా అనే అంశాలపై ఈడీ అధికారులు.. అరికెపూడి గాంధీ నుంచి వివరాలు తెలుసుకోనున్నారు.

సాహితి ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో భాగంగా ఈడీ ఇప్పటికే పలు ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తోంది. ఈ క్రమంలోనే అరికెపూడి గాంధీకి సంబంధించిన ఖాతాల ద్వారా సుమారు రూ.2.1 కోట్ల మేర నిధులు వెళ్లినట్లు గుర్తించినట్లు దర్యాప్తు సంస్థ పేర్కొంది. ఈ మొత్తానికి సంబంధించిన లావాదేవీలు ఎప్పుడు జరిగాయి.. ఎలాంటి ప్రయోజనం కోసం నిధులు బదిలీ అయ్యాయి.. వాటికి సాహితి ఇన్‌ఫ్రా కార్యకలాపాలతో ఏమైనా సంబంధం ఉందా అనే అంశాలపై ఈనెల 27వ తేదీన జరిగే విచారణలో ఈడీ అధికారులు వివరాలు కోరే అవకాశం ఉంది.

సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టుల్లో ఫ్లాట్లు, విల్లాలు అందిస్తామని చెప్పి ప్రీ లాంచ్ ఆఫర్ల ద్వారా కొనుగోలుదారుల నుంచి నిధులు సేకరించినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో పలువురు కొనుగోలుదారులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుల ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఆధారంగా చేసుకుని ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద దర్యాప్తు చేపట్టింది. తొలుత ఈ ప్రాజెక్టులకు సంబంధించి సుమారు రూ.248 కోట్ల మేర మోసం జరిగినట్లు కేసుల్లో ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాతి దర్యాప్తులో మొత్తం వ్యవహారంలో సుమారు రూ.842 కోట్ల మేర నిధులు ఉన్నట్లు ఈడీ అంచనా వేసింది. సాహితి ఇన్‌ఫ్రా ప్రమోటర్లు సేకరించిన నిధుల్లో కొంత మొత్తాన్ని వ్యక్తిగత, కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలకు మళ్లించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. సంస్థ ఎండీ బి. లక్ష్మీనారాయణ, మాజీ డైరెక్టర్ సందు పూర్ణచంద్రరావులపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈడీ వివరాల ప్రకారం సుమారు రూ.126 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2018 నుంచి 2020 మధ్య కాలంలో సుమారు రూ.50 కోట్లను నగదు రూపంలో తీసుకున్నారనే ఆరోపణలను కూడా దర్యాప్తు సంస్థ పరిశీలించింది. ఈ ఆరోపణలకు సంబంధించిన తుది న్యాయపరమైన నిర్ణయం ఇంకా రావాల్సి ఉంది. కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఇప్పటికే భారీగా ఆస్తులపై చర్యలు చేపట్టింది. తొలిదశలో సుమారు రూ.161 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం మరో విడతలో రూ.12.6 కోట్ల విలువైన ఆస్తులను కూడా అటాచ్ చేసినట్లు తెలిపారు.

అలాగే కేసుకు సంబంధం ఉన్నట్లు గుర్తించిన 56 బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసినట్లు ఈడీ తెలిపింది. నిధుల మళ్లింపుతో సంబంధం ఉన్న ఆస్తులు, వాటి కొనుగోలు విధానం, లబ్ధిదారుల వివరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ సాహితి ఇన్‌ఫ్రాటెక్ కేసులో సంస్థ ఎండీ బి. లక్ష్మీనారాయణను ఈడీ 2024 సెప్టెంబర్‌లో అరెస్ట్ చేసింది. అనంతరం కేసుకు సంబంధించి దర్యాప్తును కొనసాగించింది. సంస్థపై నమోదైన మనీలాండరింగ్ కేసులో బి. లక్ష్మీనారాయణ, సందు పూర్ణచంద్రరావుపై ఈడీ ప్రాసిక్యూషన్ కంప్లైంట్ దాఖలు చేసింది. ఈ ఫిర్యాదుపై హైదరాబాద్‌లోని ఎంఎస్‌జే కోర్టు ఈ ఏడాది జనవరి 5వ తేదీన కాగ్నిజెన్స్ తీసుకున్నట్లు ఈడీ అధికారిక రికార్డులు వెల్లడిస్తున్నాయి.

# బాలాపూర్ గణేశ్ లడ్డూ ప్రసాదం వేలంలో రూ. 39 లక్షలు



**బాలాపూర్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేశ్ లడ్డూ ప్రసాదం వేలంలో మరోసారి సరికొత్త రికార్డు నమోదైంది. ఈ ఏడాది గణపతి లడ్డూను రూ. 39 లక్షలకు వనస్థలిపురం సాహెబ్ నగర్‌కు చెందిన అర్బన్ గ్రూప్ అధినేత సామ ప్రణీత్ రెడ్డి కైవసం చేసుకున్నారు.

గత ఏడాది రూ. 35 లక్షలు పలికిన ఈ లడ్డూ ధర, ఈసారి ఏకంగా రూ. 39 లక్షలకు చేరి సరికొత్త రికార్డును నెలకొల్పింది. గణనాథుని ఆశీస్సులు లభించడమే కాకుండా, గ్రామంతో పాటు సమాజానికి మంచి జరగాలనే ఉద్దేశంతో భక్తులు ఈ వేలంలో పోటాపోటీగా 8 మంది భక్తులు లడ్డూ ప్రసాదం కోసం ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. హోరాహోరీగా సాగిన ఈ వేలం పాటలో సామ ప్రణీత్ రెడ్డి అత్యధికంగా రూ. 39 లక్షలు పాడి లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడంపై ప్రణీత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ, స్వామివారి కృపతో తమ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. లడ్డూ దక్కించుకున్న ప్రణీత్ రెడ్డిని ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు ఘనంగా అభినందించారు.

# గణనాయక వెళ్లిరా...

(1వ పేజీ తరువాయి)

పంచముఖ సంకటహర గణపతి శోభాయాత్ర సమయంలో సాగర తీరం జనసంద్రంగా మారింది. హుస్సేన్‌సాగర్, సరూర్‌నగర్, సఫిల్‌గూడ, ఐడీఏ బొల్లారం తదితర ప్రధాన కేంద్రాలతోపాటు కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 140 చోట్ల గణపతి విగ్రహాల నిమజ్జనాలు జరిగాయి. రాణిగంజ్ వైపు నుంచి వచ్చిన 20 అడుగుల విగ్రహం ట్యాంక్‌బండ్ ప్రవేశ ద్వారం (కమాన్) వద్ద చిక్కుకోవటంతో రెండు గంటలపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆల హెలికాప్టర్ ద్వారా శోభాయాత్ర, హుస్సేన్‌సాగర్ వద్ద నిమజ్జన పర్వాన్ని పరిశీలించారు.

# గుర్తింపు లేకుండా పాఠశాలలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి



**ఎమ్మిగనూరు ప్రతినిధి, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** ఎమ్మిగనూరు నియోజకవర్గం లో నందవరం గోనెగండ్ల ఎమ్మిగనూరు మండలం లో ప్రభుత్వానికి లేకుండా నడుపుతున్న పాఠశాలలపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు గైకొనాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అని ఏ డేట్ మేనేజ్మెంట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఈఓ లకు వినతి పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా గౌరవాధ్యక్షులు మహానందయ్య జిల్లా ఉపాధ్యక్షులు డి కాసిం స్థానిక నాయకులు రాజేశ్వరయ్య విఠోబా భాస్కర్ శర్మ నరసింహారెడ్డి నందవరం గోనెగండ్ల నాయకులు హాజరయ్యారు ఈ సందర్భంగా అపస్మా నాయకులు మాట్లాడుతూ పాఠశాలలు నడుపుకోవడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అయితే అనుమతులు లేకుండా లేనిపోని మాయమాటలు తల్లిదండ్రులకు చెప్పి ఇతర పాఠశాలలను దూషిస్తూ ప్రారంభించి నడుపుకోవడం ఎంతవరకు సబబు అని వారు అధికారులను ప్రశ్నించారు మండల డివిజన్ జిల్లా విద్యాశాఖ అధికారులు ఇలాంటి పాఠశాలలు నడుపుతున్న ప్పటికీ వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకర మన్నారు మొక్కుబడిగా యాజమాన్యానికి చెప్పడం తప్ప ఎలాంటి చర్యలు అధికారులు తీసుకోవడం లేదు అనుమతి లేకుండా పాఠశాలను తెరిచి విద్యార్థులను తల్లిదండ్రులు మోసం చేయడం తప్ప వేరే మార్గం లేదన్నారు లేని పోనీ మాటలతో అడ్మిషన్లు సేకరించి నప్పటికీ పర్మిషన్ లేనందు వలన అలాంటి విద్యార్థులను ఏ పాఠశాలలో నమోదు చేస్తున్నారో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పాఠశాలలను సిజి చేసి మేనేజ్మెంట్ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ పుష్ప అధికారులను కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు విద్యాశాఖ అధికారులు స్పందిస్తూ అలాంటి పాఠశాలలు మా దృష్టికి వచ్చిన వాటికి నోటీసులు ఇవ్వడం జరిగిందని మరలా ఉన్నదికా ఉన్నతాధికారులకు తెలిపి పోలీస్ ప్రొడక్షన్స్ తో వాటిని మూసివేయడం జరుగుతుందని తెలిపారు విద్యార్థులు అకాడమీ క్లియర్ నష్టపోకుండా అధికారులతో పార్టీ తల్లిదండ్రులు కూడా ఆలోచించాలని అపస్మా నాయకులు కోరారు

## మీ=గ్రాలో ఫార్మాస్యూటికల్ ఇన్నోవేషన్ మరియు క్లినికల్ ఎక్సలెన్స్‌పై

# వన్-డే అంతర్జాతీయ సదస్సు

### ఫార్మసీ, ఆరోగ్యరంగంలో ఆధునిక ఆవిష్కరణలపై నిపుణుల అవగాహన




**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** హైదరాబాద్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ (MLRIP), మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ సైన్సెస్, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) సహకారంతో, అసోసియేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా (APTI), తెలంగాణ బ్రాంచ్ భాగస్వామ్యంతో Pharmaceutical Innovation and Clinical Excellence: Shaping the Future of Healthcare అనే అంశంపై వన్-డే అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది.

ఈ సదస్సులో ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు ఆరోగ్యరంగ నిపుణులు పాల్గొని ఫార్మాస్యూటికల్ ఇన్నోవేషన్, క్లినికల్ ఎక్సలెన్స్, పరిశోధన మరియు ఆరోగ్యరంగంలో వస్తున్న ఆధునిక మార్పులపై చర్చించారు.

### ప్రముఖ నిపుణుల ప్రసంగాలు

సదస్సులో శ్రీ టాగ్రమాట్ బాల్చా బాల్లా, ఫార్మసిస్ట్ (B.Pharm, MSc-Pharmaceutics), Lecturer of Pharmaceuticals, Wolaita Sodo University, Ethiopia, మరియు డా. జి. శ్వేతా కుమారి, MBBS, MD, MBA, Department of Pharmacology, Apollo Institute of Medical Sciences and Research, ప్రసంగించారు. వారు ఫార్మాస్యూటికల్ సైన్సెస్, క్లినికల్ ప్రాక్టీస్, పరిశోధన మరియు భవిష్యత్ ఆరోగ్యరంగంలో వస్తున్న మార్పులపై విద్యార్థులు, అధ్యాపకులకు విలువైన అవగాహన కల్పించారు.



### యాజమాన్యం అభినందనలు

సదస్సు విజయవంతంగా నిర్వహించడంపై MLRIP యాజమాన్యం నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పాల్గొన్న నిపుణులను అభినందించింది. చైర్మన్ శ్రీ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఫౌండర్ సెక్రటరీ శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌరవ ఎమ్మెల్యే, మల్కాజ్‌గిరి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ శ్రీమతి అను శ్రేయ రెడ్డి, శ్రీ మర్రి ధీరన్ రెడ్డి, ట్రెజరర్ శ్రీమతి మర్రి మమతా రెడ్డి సదస్సు నిర్వాహకులకు, అధ్యాపకులు మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఫార్మసీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నిపుణులతో మమేకమయ్యే అవకాశాలను కల్పిస్తూ, విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ మరియు పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడానికి MLRIP కృషి చేస్తుందని యాజమాన్యం పేర్కొంది.

### నిర్వహణ బృందం

ఈ సదస్సు MLRIP ప్రిన్సిపాల్ డా. అరుణాభ మల్లిక్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. ఆయన కన్వీనర్గా వ్యవహరించారు. డా. ఎస్. బాల మురళీ మోహన్, HOD – కో-కన్వీనర్, డా. జి. శ్రీలత, ఘణ – ఆర్గనైజింగ్ సెక్రటరీ, డా. సువేందు సాహో, HOD – కో-కోఆర్డినేటర్, డా. సి.హెచ్. సందీప్ రెడ్డి, HOD --– కో-కోఆర్డినేటర్.

నిర్వాహకులు మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ పరిశోధన, ఇన్నోవేషన్, క్లినికల్ ఎక్సలెన్స్ మరియు అంతరశాఖ సహకారాన్ని ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ ఆరోగ్యరంగ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. సదస్సు ఇన్నోవేషన్, సహకారం మరియు ఫార్మాస్యూటికల్ విద్యలో నైపుణ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ముగిసింది.

# 30 సంవత్సరాల సాంప్రదాయం...

**- కమల ప్రసన్న నగర్ లో ఘనంగా గణనాధుని నిమజ్జనం - భక్తి శ్రద్ధలతో ఘనంగా గణనాధుని వీడ్కోలు**



**కూకట్‌పల్లి ప్రతినిధి ,సెప్టెంబర్ 25 (వన్ నేషన్):** శేర్లింగంపల్లి అసెంబ్లీ, వివేకానంద నగర్ డివిజన్, కమల ప్రసన్న నగర్ కాలనీలో శ్రీ కమల ప్రసన్న వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో గత 30 ఏళ్లుగా జరుగుతున్న భారీ గణనాథుని నిమర్జనం కార్యక్రమం ఈసారి కూడా అంగరంగా, వైభవంగా జరిగింది. వినాయకుడి ఆశీస్సులతో పాటు భక్తి బృందంలోని ప్రతి ఒక్కరి భగవంతుని పట్ల ప్రేమ కూడా కార్యక్రమంలో కనిపించింది.

శ్రీ కమల ప్రసన్న వినాయక భక్త బృందం కమిటీ అధ్యక్షుడు నాయకం రాజు ఆధ్వర్యంలో 9 రోజులు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజూ భక్తి ఉత్సాహం కాలనీ అంతా మారుమోగేలా చేసింది. గణపతి పూజతో మొదలైన ఆనందం గణనాథుని నిమర్జనం దినం వరకు కొనసాగి, ప్రతి భక్తుని ముఖాల్లో ఆనందం కనిపించింది. ఈ వేడుకల సందర్భంగా నిర్వహించిన నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. ముఖ్యంగా ఎస్ కట్ట డాన్స్ ఫ్లోర్ విద్యార్థిని కుమారి నాయకోటి మేధాశ్రీ చేసిన ప్రదర్శన అందరినీ ఆశ్చర్యపరిచింది. 8 ఏళ్ల చిన్నారి కూడా ఇంత అద్భుతంగా నాట్యం చేసిందని కాలనీ వాసులు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో వినాయకుని మహాప్రసాదం లడ్డూ వేలంపాట కూడా జరిగింది. స్వామివారి లడ్డూని పల్లె మదన గోపాల్ రెడ్డి (డాడీ) 3,50,000/- రూపాయలకు దక్కించుకున్నారు. భక్తితో పాటు నిస్వార్థమైన మనసు కూడా ఇందులో కనిపించిందని ప్రజలు చర్చించుకున్నారు.

ఈ వైభవమైన నిమర్జనంతో కాలనీకి గణనాథుని దయ, శాంతి, సంతోషం మరింత చేరాలని శ్రీ కమల ప్రసన్న వినాయక భక్త బృందం ప్రార్థిస్తోంది. భవిష్యత్తులో కూడా ఇలాగే అందరి హృదయాలను వెలిగించేలా వేడుకలు కొనసాగించాలని కోరుకుంటున్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ గారి 131 జయంతి



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** మన ఆలోచన సాధన సమితి మాస్ కేంద్ర కార్యాల యంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీముక్తి కోసం పోరాడిన రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ గారి 131 జయంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవుర బ్రహ్మయ్య, ముఖ్యఅతిథిగా మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. నర్సింగ్ రావు మాట్లాడుతూ రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వేల ఎకరాల భూమి ఇప్పించిన ఘనత వీరనారి ఐలమ్మ గారిది. ఒక కులానికి మతానికి వర్గానికి సంబంధించిన ఆమె కాదు రాష్ట్ర మొత్తానికి ఆమె ఒక వీరనారి గుర్తింపు పొందింది. ఆమె చరిత్ర రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేసే విధంగా కరపత్రాల ద్వారా సోషల్ మీడియా ద్వారా ఇంకా కూడా ప్రవళింపజేయాలి. రాబోయే రోజులలో ఆమె చరిత్రను యువతకు మహిళలకు తెలియజేసే విధంగా ఉండాలి. బ్రహ్మయ్య మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ గారి ఆశయాల సాధనకు కొరకు కృషి చేద్దాం. వీరనారి ఐలమ్మ గారి జనగాం అసెంబ్లీ నియోజక వర్గానికి ఆమె పేరు పెట్టాలి. వీరనారి ఐలమ్మ గారి చిత్రపటం రజకుల ఇండ్లలో ఉండాలి. వీరనారి ఐలమ్మ గారి విగ్రహం ట్యాంక్ బండ్ పై పెట్టాలని, ప్రభుత్వ లాచనాలతో ఏర్పాటు చేయాలని మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దవూర బ్రహ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, పూస నరసింహ, అధికార ప్రతినిధులు మంగలిపెల్లి శంకర్, ఆవుల వెంకట్ యాదవ్, సహాయ కార్యదర్శి నిమ్మల సత్యం, రేవలి నరేష్ రజక, ఉపాధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ జి, కోరంగి దుర్గారాణి, మామిళ్ళ పద్మ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోశీపాజ్ నరహరి చారి, దువ్వాళ శ్రీకాంత్, సామ పుదిరాజ్ ముదిరాజ్, కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, కార్యదర్శి గుణగంటి చంద్రశేఖర్ గౌడ్, చిన్నా రజక, చందు రజక, శ్రీకాంత్ రజక, మారోజు రాజు, కవిత, బంగ్లా నర్సింగ్, దుస్తుల శ్రీనివాస్, చంద్రశేఖర్, రాము, మల్లేష్, రమేష్, చుక్కయ్య, మహేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణనాథుని దర్శించుకున్న కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్; సెప్టెంబర్, 25 (వన్ నేషన్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హై కోర్ట్ కాలనీ, ముదిరాజ్ కాలనీ, హయత్ నగర్ కోర్ట్ సమీపంలో, మరియు కాస్ బాగ్ ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించిన హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద నిర్వహించిన అన్న ప్రసాదం కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం భక్తులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, కార్యదర్శి సురేష్, హయత్ నగర్ మరియు హై కోర్ట్ కాలనీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మధు సుధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింహా, నాయకులు గోవింద చారి, జనార్ధన్,మహిళా నాయకులు సైదమ్మా, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.315000/-లకు పలికిన సబ్జి మండి గంగపుత్ర సంఘం వినాయక లడ్డు



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** సబ్జి మండి లోని గంగపుత్రసంఘం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక లడ్డు వేలంపాటలో పిట్టల సుజన్ 315000/-లకు లడ్డును కైవసం చేసుకున్నారు గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ మరియు గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్ గారు ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణు బాబు గారు గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు నాసా సుధాకర్ గారు ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీకాంత్ మరియు చింత శ్రీకాంత్ గణేష్ ఉత్సవ సమితి కోశాధికారి నాసా ప్రణయ్ మరియు పల్లెల సాకేత్ మరియు గంగపుత్ర సంఘం సభ్యులు పిట్టల సుజన్‌కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# శ్రీ శ్రీ హోమ్స్ కాలనీలో వినాయక చవితి ఘనంగా ఉత్సవాలు



**నాదర్గుల్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ నాదర్గుల్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ హోమ్స్ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గణేష్ నిమజ్జనం సందర్భంగా కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ, కలశం వేలం పాటలకు కాలనీవాసుల నుంచి విశేష స్పందన లభించింది. పోటీపోటీగా సాగిన వేలం పాటలో గణేశుని ప్రసాదం లడ్డూను సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నాగిల్ల జంగిరెడ్డి రూ. 3,36,000 కు దక్కించుకున్నారు. అలాగే పవిత్రమైన కలశాన్ని ప్రైవేట్ ఉద్యోగి పగిడి వెంకటేశ్వర్ రెడ్డి రూ. 1,35,000 కు పాడి సొంతం చేసుకున్నారు. గణేశుని ఆశీస్సులు తమ కుటుంబాలపై సదా ఉండాలని కోరుకుంటూ వేలం పాటలో పాల్గొన్నట్లు విజేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పి. లక్ష్మీనరసింహా రెడ్డి, జనరల్ సెక్రటరీ పి.ఎల్.ఎన్. రెడ్డి, ట్రెజరర్ జి. సాయి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు యతేంద్ర ప్రసాద్, రవీందర్ రెడ్డి, ఆనందం, హరి కృష్ణ పాల్గొని వేలం పాట విజేతలను అభినందించారు. అలాగే వైస్ ప్రెసిడెంట్లు పల్లపు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కిషన్ ప్రసాద్, మోహన్; జాయింట్ సెక్రటరీలు యాదగిరి, నవీన్ రెడ్డి, అనిల్ గౌడ్, జంగయ్య గౌడ్; ఆర్గనైజింగ్ సెక్రటరీలు వెంకటయ్య, వెంకటేష్ గౌడ్, ద్వారక రెడ్డిలతో పాటు టెంపుల్ చైర్మన్ బి. సీనయ్య, ఈసీ మెంబర్లు సుఖేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, సురేష్, హరిప్రసాద్ రెడ్డి మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. అనంతరం స్వామివారిని కాలనీవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా సాగనంపారు.

# నిమజ్జన భక్తులకు మంచినీటి పంపిణీ



**నారాయణగూడ, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** గణపతి నిమజ్జనానికి తరలివచ్చిన భక్తుల దాహార్తి తీర్చేందుకు చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీజేపీ సీనియర్ నాయకులు కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణగూడలో 20 వేల మంచినీటి బాటిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు మంచినీటి బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ.. వినాయక చవితి హిందూ ధర్మంలో విశిష్టమైన పండుగ అని, ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా విఘ్నేశ్వరుడికి తొలి పూజ చేయడం మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమన్నారు. వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు మంచినీరు అందించడం అభినందనీయమైన సేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ జనరల్ సెక్రటరీ వెంకట్ స్వామి, సిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, నర్సింగ్ ముదిరాజ్, అభిషేక్ యాదవ్, నాడు అర్జున్, నవీన్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రంజిత్, శ్రీనివాస్, వేణు, తుల్జా, కవిత, మాధవి, వాణి, సరిత, మనీలా, శకుంతల, శ్రీశైలం, రాజు, రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా గణనాథులకు స్వాగతం.. అల్పాహారం, మంచినీటి వితరణ...



**హైదరాబాద్ /సెప్టెంబర్ 25/ వన్ నేషన్ :** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మరియు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వ ర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్ చౌరస్తాలో వినాయక నిమర్జనానికి వెళ్లే భక్తులు మరియు గణనాథులకు స్వాగతం పలికేందుకు ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేదిక వద్ద నిమర్జన శోభ యాత్రగా తరలివస్తు న్న గణేష్ భక్తులకు నిర్వా హకులు ఘనంగా స్వాగతం పలికారు. అంతేకాకుం డా, సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తుల సౌల భ్యం కోసం అల్పాహారం మరియు మంచినీటిని అందజేశారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు, ఎల్బీ నగర్ మరియులింగోజిగూడ డివిజన్ల నాయకులు గుండె కిరణ్ కుమార్ లింగోజిగూడ డివిజన్ అధ్యక్షులు,డాక్టర్ కనతాల భాస్కర్ రావు రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు,డాక్టర్ శ్రీనివాస్, అంబాలమల్లేశం తదితర నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులకు సేవ చేయడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేయగా, వేది క వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# జానపద కళారూపాలు ప్రజలను చైతన్యవంతులను చేస్తాయి: మంత్రి కిషన్ రెడ్డి







**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** గణేష్ నిమజ్జనం సందర్భంగా అభ్యుదయ కళారంజని బృందం చే భాగ్యనగర్ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబర్పేట ఎక్స్ రోడ్ లో అభ్యుదయ కళారంజని బృందం చే జానపద ఆర్కెస్ట్రా కార్యక్రమం పలువురిని విశేషంగా అలరించింది వ్యవస్థాపక కార్యదర్శి మొకిరాల శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఈ కళా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని చెప్పారుఅవకాశం కల్పించిన భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి నేత ఆనంద్ కుమార్ గౌడ్ రమేష్ నేతృత్వంలో వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ప్రముఖ సింగర్స్అన్ని మల్లె అనిల్ కుమార్, శ్రీనివాస రాజు, సింగర్ ప్రవీణ్ భక్తి గీతాలు ఆలపించారు ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయవచ్చు అని చెప్పారు అభ్యుదయ కళా రంజని కళాకారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

# లడ్డు వేలం పాటలో 1,16,000/- రూపాయలకు దక్కించుకున్న శ్రీనివాస్ యాదవ్







**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 25 వన్ నేషన్:** సుభాష్ చంద్రబోస్ నగర్, రోడ్ నెంబర్ 9, న్యూ హాఫీజ్ పేట్ ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయకుడి నవరాత్రులు ఘనంగా ముగిశాయి ఈ నవరాత్రుల్లో ఎంతో భక్తితో పూజించిన వినాయకుని లడ్డూలని పెద్ద లడ్డు 1,16,000/- వేల రూపాయలు. శ్రీనివాస్ యాదవ్ (గాయత్రీ రెసిడెన్సీ )తీసుకోవడం జరిగింది. చిన్న లడ్డు 1,30,000/- వేల రూపాయలు జై శ్రీరామ్ యూత్ టీం తీసుకోవడం జరిగింది. కలశం చెంబు 1,31,000/- అనిత సోమప్ప తీసుకోవడం జరిగింది. స్వామివారి వస్త్రాలు 36,000/- వేల రూపాయలకు ముసుకు రాంచంద్రారెడ్డి (హితేష్ రెడ్డి ) తీసుకోవడం జరిగింది.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్, సెప్టెంబర్ 25:** మురికి నీటిలో గణేశ విగ్రహాలను నిమజ్జనం చేయకూడదనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు మన్సూరాబాద్‌లో ప్రత్యేకంగా నీటి కుంటను ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. బోర్ల ద్వారా కుంటలోకి నీటిని సరఫరా చేయడంతో నిమజ్జన సమయంలో నీరు కలుషితం కాకుండా, పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఈ కుంట ఉపయోగపడుతోంది. మన్సూరాబాద్ తో పాటు నియోజక వర్గంలో ఇతర ప్రాంతాల్లో కూడా ఈ కుంటలను ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది ఈ కుంటలో వేలాది గణేశ విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేస్తుండటంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ బీర్ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, తూర్పాటి చిరంజీవి, జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖుల సమాగమం..

**- ప్రపంచానికి ద్వారాలు తెరిచిన ఐఆర్ఈసీ 2026 - భారతదేశంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఐఆర్ఈసీకి హాజరైన నార్ అధ్యక్షుడు, గ్లోబల్ రియల్టర్స్, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, ప్రాప్‌టెక్ రంగ ప్రముఖులు**






**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్):** అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ రంగ చర్చల్లో హైదరాబాద్ నేడు కేంద్ర బిందువుగా నిలిచింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఇంటర్నేషనల్ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ (ఐఆర్ఈసీ) 2026 ఘనంగా ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖులు, పెట్టుబడిదారులు, డెవలపర్లు, విధాన నిర్ణేతలు, సాంకేతిక ఆవిష్కర్తలు, వృత్తిపరమైన నెట్‌వర్క్‌ల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

2026 సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఐఆర్ఈసీ 2026, అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ ఏడో ఎడిషన్. ఈ అంతర్జాతీయ వేదికను తొలిసారిగా భారతదేశంలో నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజుల సదస్సుకు 35కి పైగా దేశాల నుంచి 2,000 మందికి పైగా పరిశ్రమల ప్రముఖులు, 75 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 100కి పైగా ఎగ్జిబిటర్లు, సాంకేతిక సంస్థలు హాజరుకానున్నాయి. ఐఆర్ఈసీ 2026 నిర్వహణ బాధ్యతలను నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్-ఇండియా (నార్-ఇండియా)కు అప్పగించగా, హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ రియల్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్ఏ) నిర్వహిస్తోంది.

ఈ సదస్సులో స్ట్రాటజిక్ కాన్ఫరెన్స్, ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో అనే మూడు అనుసంధాన వేదికలు ఉన్నాయి. ఇవి ప్రపంచ పరిజ్ఞానం, పెట్టుబడులు, సాంకేతికత, ఆస్తులు, వృత్తిపరమైన సహకారానికి ఒకే వేదికను కల్పిస్తున్నాయి.

"ది డోర్ టు వాట్ హాపెన్స్ నెక్స్ట్" (తదుపరి జరగబోయే పరిణామాలకు ద్వారం) అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ మార్కెట్లను పునర్నిర్మిస్తున్న అంతర్జాతీయ పెట్టుబడులు, మారుతున్న పెట్టుబడి విధానాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ), ప్రాప్‌టెక్, డీప్‌టెక్, సుస్థిర అభివృద్ధి, భవిష్యత్ నగరాలు, బ్రాండెడ్ నివాసాలు, కార్యాలయాల పరిణామం వంటి అంశాలను ఈ సదస్సులో చర్చించ నున్నారు. హైదరాబాద్‌లో నార్ అధ్యక్షుడు, అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖులు. ఐఆర్ఈసీ 2026లో కీలక అంతర్జాతీయ ఆకర్షణగా నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్ (నార్) అధ్యక్షుడు కెవిన్ బ్రౌన్ పాల్గొంటున్నారు. ఆయనతో పాటు నార్ అంతర్జాతీయ భాగస్వామ్య సంఘాలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థల ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ సదస్సులో డెవలపర్లు, బ్రోకరేజ్ సంస్థల నాయకులు, సంస్థాగత పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, సాంకేతిక రంగ వ్యవస్థాపకులు పాల్గొంటు న్నారు. వీరు అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఈ అంతర్జాతీయ భాగస్వామ్యం ద్వారా భారతీయ రియల్ ఎస్టేట్ రంగ నిపుణులకు ప్రపంచ మార్కెట్ ప్రముఖులతో నేరుగా చర్చించే అవకాశం లభిస్తుంది. పెట్టుబడి ధోరణులు, వృత్తిపరమైన నెట్‌వర్క్‌లు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, అంతర్జాతీయ వ్యాపార పద్ధతులు, అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ నమూనాలపై అవగాహన పొందేందుకు ఈ వేదిక ఉపయోగపడు తుంది. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్-ఇండియా చైర్మన్ సుమంత్ రెడ్డి అరని మాట్లాడుతూ, "ఐఆర్ఈసీ 2026 భారతీయ రియల్ ఎస్టేట్ రంగానికి ఒక ముఖ్యమైన మైలురాయి. భారతదేశం ప్రస్తుతం ఒక దశకు చేరుకుంది. మన డెవలపర్లు, వృత్తి నిపుణులు, ప్రాజెక్టులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తున్నా యి. తదుపరి దశలో మరింత బలమైన అంతర్జాతీయ సంబంధాలను నిర్మించుకోవడం, ప్రపంచ మార్కెట్లతో భారతదేశం నేరుగా అనుసంధానం అయ్యే వేదికలను సృష్టించడం అవసరం. ఐఆర్ఈసీని హైదరాబాద్‌కు తీసుకురావడం ద్వారా ఆ అవకాశాలకు ద్వారాలు తెరిచి, భారతీయ రియల్ ఎస్టేట్‌ను మరింత విస్తృతమైన అంతర్జాతీయ వ్యవస్థలో నిలిపే అవకాశం లభిస్తోంది" అని అన్నారు. భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటైన హైదరాబాద్‌ను ఈ సదస్సుకు వేదికగా ఎంపిక చేయడం ద్వారా అంతర్జాతీయ పరిశ్రమ చర్చల్లో నగరం కేంద్ర స్థానాన్ని పొందింది. ఐఆర్ఈసీ 2026లో ప్రత్యక్ష వ్యాపార, వృత్తిపరమైన సంబంధాల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారు. ఈ సదస్సులో నెట్‌వర్కింగ్ లాంజ్‌లు, డీల్ జోన్‌లు, పరస్పర సమావేశాలు, యాప్ ఆధారిత ప్రతినిధుల నెట్‌వర్క్ అందుబాటులో ఉంటాయి. వీటి ద్వారా పాల్గొనేవారు తమ మార్కెట్లు, రంగాలు, వ్యాపార ఆసక్తులకు అనుగుణంగా సమావేశాలను గుర్తించి, ముందుగా షెడ్యూల్ చేసుకోవచ్చు. ఎంఎస్ఎన్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ, "వికసిత్ భారత్ 2047 దిశగా భారతదేశం సాగిస్తున్న ప్రయాణం ప్రపంచ స్థాయి నగరాలు, దేశం పెరుగుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా ఉండే అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా రూపుదిద్దుకుంటుంది.

ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, మార్కెట్లు ఈ మార్పులకు ఏ విధంగా స్పందించాలనే అంశాలను పరిశీలించేందుకు ఐఆర్ఈసీ 2026 వేదిక కల్పిస్తుంది. ఈ సదస్సు ద్వారా భారతీయ ప్రతినిధులకు అంతర్జాతీయ వృత్తిపరమైన నెట్‌వర్క్‌లు, ప్రపంచవ్యాప్త దృక్పథాలను అందించడంతో పాటు, అంతర్జాతీయ ప్రతినిధులకు భారతదేశంలో విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యవస్థతో అనుసంధానం అయ్యే అవకాశం లభిస్తుంది.

ఎంఎస్ఎన్ రియాల్టీ సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ వెంకట్ రమణ బండి మాట్లాడుతూ, "రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్లు ఇప్పుడు కేవలం అమ్మకాల మాధ్యమంగా మాత్రమే ఉండటం లేదు. వారు డెవలపర్ల వ్యవస్థలో కీలక భాగంగా మారారు. ఎంఎస్ఎన్ రియాల్టీలో వారి మార్కెట్ పరిజ్ఞానం, వినియోగదారులతో సంబంధాలు, దీర్ఘకాలిక, పారదర్శక భాగస్వామ్యాల ద్వారా మా వృద్ధికి వారు అందిస్తున్న సహకారాన్ని మేము విలువైనదిగా భావిస్తున్నాం" అని తెలిపారు. భారతదేశంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఐఆర్ఈసీ ప్రారంభమైన నేపథ్యంలో హైదరాబాద్ మూడు రోజుల పాటు చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు, ఆస్తుల అవకాశాలు, అంతర్జాతీయ నెట్‌వర్కింగ్ కార్యక్రమాలకు వేదిక కానుంది. సెప్టెంబర్ 25న కర్టెన్ రైజర్ కార్యక్రమం, సెప్టెంబర్ 26, 27 తేదీల్లో స్ట్రాటజిక్ కాన్ఫరెన్స్, ఇన్నోవేషన్ షోకేస్, సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో, సెప్టెంబర్ 26న ఐఆర్ఈసీ గాలా నైట్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలు ప్రతినిధుల మధ్య మరింత నెట్‌వర్కింగ్, పరస్పర సంబంధాలకు అవకాశం కల్పిస్తాయి. 35కి పైగా దేశాల నుంచి నిపుణులు పాల్గొంటున్న ఐఆర్ఈసీ 2026, భారతీయ, అంతర్జాతీయ భాగస్వాములకు ఆలోచనలను పంచుకునేందుకు, వ్యాపార అవకాశాలను అన్వేషించేందుకు, వివిధ మార్కెట్లలో సంబంధాలను నిర్మించుకునేందుకు ఒక వేదికగా నిలుస్తోంది.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# గణనాథుని వీడ్కోలుతో మార్మోగిన కాకతీయ కాలనీ..

**- అంగరంగ వైభవంగా సరూర్ నగర్ నిమర్జన మహోత్సవం!**

హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్ నేషన్): గంటల కొద్దీ పూజలందుకున్న ప్రథమ పూజ్యుడు, విగ్నేశ్వరునికి కన్నీటి వీడ్కోలు పలికే సమయం ఆసన్నం కాగా... కాకతీయ కాలనీలో భక్తి పారవశ్యం తారస్థాయికి చేరింది. నవరాత్రుల అఖరి రోజున జూనియర్ నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణేష్ నిమర్జన వేడుకలు అసాధారణ రీతిలో, అద్భుతమైన వైభవంతో కన్నుల పండుగ గా ముగిశాయి. గణేశుని వీడ్కోలు వేడుకల్లో భాగంగా నిర్వహించిన మహా హారతి కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ధూపదీప నైవేద్యాలతో, మంగళహార తుల వెలుగుల మధ్య స్వామివారిని దర్శిం చుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. "గణపతి బప్పా మోరియా... మంగళ మూర్తి మోరియా ఆగలే బరస్ జల్దియా " అనే జయధ్వ నులతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. డప్పుల దద్ద రిల్లిన వాయిద్యాలకు చిన్నా పెద్ద, మహిళలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పరవశించి నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని తలపించారు. ఈ ఉత్సవాల్లో ప్రతి ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ప్రసాదం లడ్డు వేలం పాట అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.





స్వామివారి కృపను పొందాలని తలచిన భక్తులు పోటీపడి లడ్డును దక్కించుకున్నారు. టోకెన్ సిస్టమ్ ద్వారా అత్యంత పవిత్రంగా నిర్వహించిన ఈ వేలంలో, మూడో లడ్డును భక్తులు అత్యంత భక్తితో 59,000 భారీ మొత్తానికి దక్కించుకు న్నారు.అలాగే మరో విశేష మైన లడ్డును మరో భక్తుడు 57,000 లకు కైవసం చేసుకున్నారు. స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకోవడం తమ పూర్వజన్మ సుకృత మని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. జూనియర్ నవదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు ఈ ఉత్సవాలు ఏ లోటూ లేకుం డా విజయవంతం చేయడం లో అహర్నిశలు శ్రమిం చారు. భక్తజన సందోహం నడుమ, బాణసంచా పేలుళ్ల మధ్య గణాధ్యునికి భావోద్వేగ వీడ్కోలు పలికారు. వేలాది మంది భక్తుల జయధ్వనుల నడుమ శోభాయాత్రగా తరలి వెళ్లి, సరూర్ నగర్ చెరువులో వినాయక ప్రతి మను కన్నుల పండువగా నిమర్జనం చేశారు. వచ్చే ఏడాది మళ్లీ రావాలం టూ స్వామివారికి వీడ్కోలు పలికిన ఈ అద్భుత నిమర్జనో త్సవం స్థానికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది.



హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్‌నేషన్): ప్రశాంతంగా సాగిన ఖైరతాబాద్ బడా గణేష్ ఊరేగింపు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు. - ఛాయాచిత్రాలు: ఎస్. శ్రీధర్

# హృద్రోగ శాస్త్రంపై CME కార్యక్రమాల ముగింపు వేడుక

## డా. ఫరూఖ్, డా. షుజాత్ అలీ మరియు ఇతర వైద్య నిపుణులు




హైదరాబాద్, సెప్టెంబర్ 25 (వన్ నేషన్): మూవింగ్ మీడియా బ్యూరో హృద్రోగ శాస్త్రంపై పలు CME కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ నిజామియా వైద్య కళాశాల, వైద్య విభాగం అధిపతి ప్రొఫెసర్ అహ్సన్ ఫరూఖీ, గుండె జబ్బులు, వాటిని గుర్తించడం, తక్షణ వైద్య సహాయం, సకాలంలో సమర్ధవంతమైన చికిత్స మరియు యునానీ వైద్యంలోని ప్రస్తుత సౌకర్యాలపై సవివరంగా వివరించారు. హృద్రోగ నిపుణులు మరియు కార్డియాక్ ట్రామా ఎమర్జెన్సీ నిపుణులు డా. ఫరూఖ్, ఐఐఎస్ రిటైర్డ్ మరియు చెన్నై రీజినల్ న్యూస్ మాజీ అధిపతి డా. షుజాత్ అలీ ఈ ముగింపు వేడుకకు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ జహీూ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం, వైద్యులు, వైద్య నిపుణులు, పరిశోధనా పండితులు మరియు విద్యార్థులకు ఆరోగ్యం మరియు చికిత్స రంగంలో మారుతున్న పోకడలు, తాజా సమాచారం గురించి తెలియజేయడం, తద్వారా వారు రోగులకు చికిత్స చేయడంలో సహాయపడగలరని నిర్వాహకుడైన, మూవింగ్ మీడియా బ్యూరో ఎడిటర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ విక్వారుద్దీన్ అలీ అన్నారు. విద్యార్థులు సులభంగా, సౌకర్యవంతంగా పాల్గొనేందుకు వీలుగా హృద్రోగ శాస్త్రంపై నిర్వహించిన ఈ నాలుగు జహీూ కార్యక్రమాలకు ఉచిత రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిజామియా మెడికల్ కాలేజ్ చార్మినార్, ఎన్ఆర్ఐ యుఎంఎస్డి, యునానీ కాలేజ్ కర్నూలు మరియు ఇతర రాష్ట్రాల నుండి ప్రజలు పాల్గొన్న ఈ సిఎంఇ సిరీస్ ద్వారా సుమారు 250 మంది వైద్యులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యులు ప్రయోజనం పొందారు. ఈ కార్డియాలజీ సిఎంఇ కార్యక్రమం ముగింపు వేడుకలో ప్రసంగిస్తూ, కార్డియాలజిస్ట్ మరియు ట్రామా ఎమర్జెన్సీ అయిన డాక్టర్ ఫరూఖ్, రోగి ప్రాణాలను కాపాడటానికి ఇ.సి.జి., 2డి ఎకో మరియు ఇతర అవసరమైన పరీక్షల ద్వారా వ్యాధి యొక్క సరైన రోగ నిర్ధారణ మరియు స్వభావాన్ని తెలుసుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. వైద్యులు సకాలంలో సరైన రోగ నిర్ధారణ చేయడంలో విఫలమైతే, వారు హంతకులకు ఏమాత్రం తక్కువ కాదని, ఎందుకంటే వారి పొరపాటు రోగుల ప్రాణాలను బలిగొంటుందని ఆయన అన్నారు. ఆయన పాల్గొన్నవారికి ఉపయోగకరమైన సలహాలు కూడా ఇచ్చారు మరియు భవిష్యత్తులో తమ జ్ఞానం మరియు అనుభవం ద్వారా వారికి ఎల్లప్పుడూ మద్దతు ఇస్తామని వాగ్దానం చేశారు. డాక్టర్ షుజాత్ అలీ తన ప్రసంగంలో, యునానీ వైద్యంలో ప్రత్యేకంగా ప్రభావవంతమైన మందులు ఉన్నాయని, అవి గుండె జబ్బులకే కాకుండా ఏ వ్యాధికైనా ప్రయోజనకరంగా ఉంటాయని, అయితే సకాలంలో సరైన రోగ నిర్ధారణ చేసి, సరైన చికిత్స అందించడమే అవసరమని అన్నారు. రోగులకు సమర్ధవంతంగా చికిత్స అందించేందుకు అసలైన మందులను సూచించాలి. వైద్యానికీ, స్వస్థతకూ మధ్య అల్లాహ్ ఆజ్ఞ ఉంటుందని, అదే స్వస్థతకు దారితీస్తుందని, అల్లాహ్ ఆజ్ఞ లేనిదే మందుల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, అందువల్ల వైద్యులు పూర్తి విశ్వాసంతో మెరుగైన చికిత్స అందించడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫజల్ అహ్మద్ సబా రెమెడీస్ అండ్ క్లినిక్స్, ఎన్ఆర్ఐ యుఎం హైదరాబాద్ మాజీ డైరెక్టర్ డాక్టర్ అత్తావుల్లా షరీఫ్ కూడా ప్రసంగించారు. ఈ సి.ఎం.ఇ నిరంతర వైద్య విద్యా కార్యక్రమాల పరంపర భవిష్యత్తులో కూడా కొనసాగుతుందని, తదుపరి సి.ఎం.ఇ గైనకాలజీపై నిర్వహించబడుతుందని, ఇందులో ఎంబిబిఎస్ మరియు యునాని వైద్యులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు మరియు ప్రాక్టీషనర్లు పాల్గొనవచ్చని సయ్యద్ విక్వరుద్దీన్ అలీ తెలిపారు. మరింత సమాచారం మరియు ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 9177757051 నంబరులో వాట్సాప్‌ను సంప్రదించమని ఆమె కోరారు.

# ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీని కలిసిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం

గుంటూరు, సెప్టెంబర్ 25 (వన్ నేషన్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌ను విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు కలిసి దివ్యాంగ విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో దివ్యాంగుల హక్కుల చట్టం--2016 (RPwD Act)*పై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల దివ్యాంగుల



ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ వీసీని కోరారు. చట్టం పై సాధారణ విద్యార్థులకు కూడా దివ్యాంగుల హక్కులు, చట్టపరమైన రక్షణలు, సమాన అవకాశాలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా దివ్యాంగుల హక్కుల చట్టం--2016 ప్రకారం విశ్వవిద్యాలయంలో దివ్యాంగులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు, అందుబాటులో కి తీసుకురావాలని దివ్యాంగులకు నైపుణ్య గల విద్యా కల్పించాలని కోరారు. ప్రతి దివ్యాంగ విద్యార్థికి వారి అర్హతకు అనుగుణంగా విశ్వవిద్యాలయంలోని అన్ని కోర్సుల్లో సమాన అవకాశాలు కల్పించాలని, విద్యాభ్యాసంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా చర్యలు విద్యార్థుల సమస్యలు, హక్కులు మరియు చట్టపరమైన అంశాలను వీసీకి వివరించి, సంబంధిత అంశాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. దీనిపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వీసీ సానుకూలంగా స్పందిస్తూ, దివ్యాంగుల హక్కుల చట్టం--2016పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్.రాష్ట్ర సహాయక కార్యదర్శి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు